# శెనార్తి మీడియా

మన యాసే.. మన బలం

తెలుగు దినపత్రిక | సంపుటి :02 | సంచిక : 94 | సోమవారం 17 మార్చి2025 | పేజీలు: 08 | వెల రూ.5

published from : Karimnagar : circulated to : Adilabad, Warangal, Nizamabad, Warangal,Hyderabad,Khamam, Nalgonda, Mahbubnagar,Medak, Rangareddy



## రిపోర్టర్లు కావలెను




జర్నలిజంలో ఆసక్తి ఉన్న వారికి

శెనార్తి మీడియా

ఆహ్వానం పలుకుతుంది

తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిలో రిపోర్టర్లుగా పని చేసేందుకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లలలో సంప్రదించగలరు.

97051 46268 77805 51339
98491 98098


# తెలంగాణ జాతిపిత ఎవరు?

## కేసీఆర్‌పై సీఎం రేవంత్ సంచలన వ్యాఖ్యలు

## సాగునీటి ప్రాజెక్టులపై చర్చకు సిద్ధం

## హరీశ్ రావుకు సీఎం రేవంత్ సవాల్



**వరంగల్, మార్చి 16 :**

తెలంగాణలో సాగునీటి ప్రాజెక్టుల గురించి చర్చకు సిద్ధమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. శ్రీరాంసాగర్, నాగార్జునసాగర్, కోయిల్ సాగర్, మంజీరా గడ్డపై సాగునీటి ప్రాజెక్టులపై ఎవరి వద్ద అయినా మాట్లాడేందుకు తాను సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేశారు. హరీష్ రావును ఉద్దేశించి సీఎం రేవంత్ వ్యంగ్యంగా స్పందించారు. పిల్ల కాకులకేం తెలుసు.. వాళ్లు వీళ్లు కాదు, కేసీఆర్ నువ్వే రా అంటూ కౌంటర్ ఇచ్చారు. 2023లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చారని, ప్రజల తీర్పుతో కేసీఆర్‌కు సరైన దెబ్బపడిందని అన్నారు. కేసీఆర్ ప్రజల్లోకి రాలేకపోవడాన్ని విమర్శిస్తూ, అధికారం లేకపోతే బయటకు రావడం లేదా? అని ప్రశ్నించారు. తన బదులుగా

మిగతా2వ పేజీలో..



# నీ పిచ్చి తుగ్లక్ చర్యల వల్ల రాష్ట్రం పరువు పోతోంది

### కేసీఆర్ తెలంగాణ జాతిపిత

### అయితే రేవంత్ రెడ్డి బూతు పిత అయ్యారు

### అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్ రేవంత్ రెడ్డి

### కేసీఆర్‌ను మార్చురీకి పంపాలి అని మాట్లాడుతావా

### మాజీ మంత్రి హరీశ్ రావు

**హైదరాబాద్, మార్చి 16:**

కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర విమర్శలు గుప్పించారు. తెలంగాణ భవన్‌లో ఆయన మాట్లాడుతూ.. బయట బూతులు మాట్లాడుతున్న రేవంత్ రెడ్డి.. అసెంబ్లీలో నిజాలు మాట్లాడుతారు అనుకున్నాం.. కానీ బూతులతో పాటు, అబద్ధాలు మాట్లాడారని ఆరోపించారు. కేసీఆర్ తెలంగాణ జాతిపిత అయితే రేవంత్ రెడ్డి బూతు పిత అయ్యారని విమర్శించారు. బూతు సినిమాకు పనికొచ్చే స్క్రిప్ట్ లాగా సీఎం స్పీచ్ ఉంది.. అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్ రేవంత్ రెడ్డి అని వ్యాఖ్యానించారు. అబద్ధాలకు జీఎస్టీ వేయాలి అన్నారు.. అబద్దాలకు జీఎస్టీ వేస్తే రాష్ట్ర ఆదాయం అంతా రేవంత్ రెడ్డి అబద్ధాలకే

మిగతా2వ పేజీలో..

## డీకే అరుణ ఇంట్లో ఆగంతకుడు

* గంటన్నరపాటు ఇంట్లో కలియతిరిగి..
* హల్ చల్ చేసిన గుర్తుతెలియని దుండగుడు
* పోలీసులకు ఫిర్యాదు, దర్యాప్తు ప్రారంభం



2

## గత పాలకుల అవినీతి బయటపెడతా

**అపార అనుభవం ఉందనే వ్యక్తి సూచనలెందుకు చేయట్లేదు**

* ఇందిరమ్మ ప్రభుత్వాన్ని కూలగొట్టే కుట్ర
* పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బీఆర్ఎస్‌పై తీవ్ర విమర్శలు



2

## యూట్యూబర్ హర్ష సాయిపై కేసు నమోదు

కేసు నమోదు చేసిన సైబరాబాద్ పోలీసులు

ట్విట్టర్ ద్వారా విషయాన్ని వెల్లడించిన ఆర్టీసీ ఎండీ సజ్జనార్





2

## రెండు నెలలుగా స్టాలిన్ వితండవాదం చేస్తున్నాడు

తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కే స్టాలిన్‌పై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఫైర్

**హైదరాబాద్, మార్చి 16:**

తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కే స్టాలిన్‌పై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. రెండు నెలలుగా తమిళనాడు ముఖ్యమంత్రి వితండ వాదం చేస్తున్నాడని ఆరోపించారు. దక్షిణ భారతదేశంలో మాకు అన్యాయం చేయడానికి మోదీ కుట్ర పన్నాడు అని మాట్లాడుతున్నారు.. అది పూర్తిగా రాజకీయపరమైన విమర్శ అని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ, డీఎంకే దివాలు కోరు రాజకీయం ప్రదర్శిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో స్టాలిన్ ప్రభుత్వం ఓడిపోతుంది.. తమిళనాడు ప్రజలు స్టాలిన్ కుటుంబానికి వ్యతిరేకంగా మారారని అన్నారు. దానిని కప్పి పుచ్చుకోవడానికి

మిగతా2వ పేజీలో..



భారత్ శాంతి ప్రయత్నానికి

## పాకిస్తాన్ ద్రోహం..

02

పాక్‌కు జ్ఞానం రావాలి,

శాంతిని ఎంచుకోవాలి

లెక్స్ ఫ్రిడ్‌మాన్

ఇంటర్వ్యూలో పీఎం మోడీ

